మహిళా గొంతుక

# మాతృక

ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) అధికార మాసపత్రిక

MAHILA GONTUKA MATRUKA

సంపుటి : 1 సంచిక : 10 ఆగస్టు - 2015 పేజీలు : 44 వెల : 15 రూ.లు





# అన్నం కంటే

- రాఘవరెడ్డి

అన్నం కంటే
అద్భుతమైన పదార్థం మరేముంటుంది...
ఉబికి వచ్చే కన్నీళ్ళు ఉక్కిరిబిక్కిరి చేసేటప్పుడు
నవ్వుల నావ మీద ఒళ్ళు మరచి ఊరేగేటప్పుడు
ప్రేమలో మునిగి బ్రతుకు పూలుపూసేటప్పుడు
రక్తం చల్లబడేటప్పుడు వెచ్చబడేటప్పుడు
అప్పుడప్పుడూ నరాలతీగల మీద ఉద్వేగం నర్తించేటప్పుడు
అన్నమే గుర్తుకు రాలేదంటాం నిజమే-..
కానీ ఎంతసేపు..?
కాసేపటికో ఇంకాసేపటికో ప్రాణమంతా
పసిపాపవ్వాల్సిందే గదా
కంచం ముందు చేరి కేరింతలు కొట్టాల్సిందే గదా

★ ★ ★

ఇదిగో చూడు ఈ దృశ్యం ఎంత బాగుందో!
మంచు తొలగని ఒక పొద్దుటిపూట - పూరింటి
పంచలోంచి
చుట్టలు చుట్టలుగా పొగ పాము పైకి లేస్తుంది
రాళ్ళపొయ్యిముందు గొంతుక్కూర్చుని
ఎగదోపిన చీరతో ఇంకో పొయ్యి పుల్లలు ఎగదోస్తుంది
వెళ్ళి పక్కనజేరి ఆ మోకాళ్ళ మీద తలకాయానిస్తే
జుట్టులోకి వేళ్ళు జొనిపి "ఎర్రి మొహమా.."
అంటుందా పొయ్యి వెన్నెలంత చల్లగా నవ్వుతూ..

★ ★ ★

అయినా నేనిప్పుడు ఈ దృశ్యం గురించి కాదు
దీని నేపథ్యం గురించి మాట్లాడదల్చుకున్నాను
కుతకుతా అన్నం ఉడుకుతున్నప్పుడు వినవచ్చే
పరిమళం నిండిన సంగీతం గురించి చెప్పదల్చుకున్నాను
కొంచెం కొంచెం పైకెగిరి కిందపడుతూ సిబ్బిరేకు వేసే
తాళం గురించి
చెప్పదల్చుకున్నాను

★ ★ ★

పొయ్యి గెడ్డ మీంచి గొప్ప నైపుణ్యంతో ఆమె అన్నం
వొంచి
ఉప్పుగల్లు వేసి చేతికందిస్తే
ఉఫ్ఉఫ్ఫని ఊదుకుంటూ తాగిన జ్ఞాపకం గురించి
చెప్పదల్చుకున్నాను.
అన్నం ఉడకడం కంటే అందమైన దృశ్యం
మరేముంటుంది..

★ ★ ★

అసలు అన్నమంటే అన్నమొక్కటేనా
అన్నం చుట్టూ అల్లుకుని ఎన్నుంటాయ్..
మరి ఎక్కడ కూర్చున్నప్పుడు
మనుషులు కాసేపు మనుషులైపోయి
మాట్లాడుకుంటారు..?

★ ★ ★

ఒక కాలంలో మాంసం ఒక కాలంలో దుంప
ఒక చోట అన్నం ఒక చోటున రొట్టె- ఒక దగ్గర గడ్క
ఒక తావున సంగటి
మనిషన్నాక ఇంత పిడచ లోనికి పోవాల్సిందే
ప్రాణశక్తి దేహమంతా పరుగు పెట్టాల్సిందే-
ఆకలి తీరడం కంటే అనాది సంతృప్తి మరేమి
ఉంటుంది...

★ ★ ★

అన్నం మంత్రబలం కాదు అన్నం పూజాఫలం కాదు
అన్నం దైవప్రసాదం కాదు
అన్నం శ్రమ నుంచి పుట్టిన ఆయువు
అనంత ప్రాణశక్తికీ మూలధాతువు
అన్నం వృథా చెయ్యడమంటే అది దేశద్రోహం తప్ప
మరేమీ కాదు
విస్తట్లో అరవయ్యెనిమిది రకాలు వడ్డించి
కాలరెగరేసి పళ్ళికిలించడానికి అన్నం ఒక స్టేటస్ సింబల్
కాదు-
అన్నమున్నప్పుడే నాగరికతలు ఉద్భవించేది
అన్నమున్నప్పుడే సంస్కృతులు పరిఢవిల్లేది
అన్నమున్నప్పుడే పాట పుట్టేది అన్నమున్నప్పుడే కవిత
కురిసేది
అన్నమే లేనప్పుడు అరవయ్యారు కళలూ లేనట్టే
అన్నం నా ఆదిమ చేతనబీజం
అన్నం నా పురాజ్ఞాపకం అన్నం నా ఆజన్మ నేస్తం-
అన్నం మట్టిచేతుల్తో మా అవ్వ కలిప్పెట్టిన గోరుముద్ద
అన్నం కోటానుకోట్ల శ్రామికుల చెమటచుక్క ..

మహిళా సంఘటిత శక్తి
ఉద్యమించే మహిళల ఊపిరి


ఎడిటర్
చొప్పర పద్మ

**సంపాదకవర్గం**

వి. సంధ్య
ఎన్. విష్ణు
బి. రమాసుందరి
ఊకె పద్మ


**రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక సమానత్వం కోసం పోరాడుదాం**


డిటిపి & డిజైనింగ్
ధరణి గ్రాఫిక్స్ : 9491875063

ముద్రణ : నవ్య ప్రింటర్స్, హిమాయత్ నగర్, హైదరాబాద్ - 29



**చిరునామా**

మహిళా గొంతుక
మాతృక

ఇం.నెం. 1-9-295/19/ఎ-1,
శ్రీలక్ష్మి నిలయం, విద్యానగర్,
హైదరాబాద్ జిల్లా - 44,
తెలంగాణ రాష్ట్రం,
ఫోన్ : 040 - 27668471
e-mail :
padmapow@gmail.com


మహిళా గొంతుక

# మాతృక

MAHILA GONTUKA MATRUKA


సంపుటి :1 సంచిక : 10 పేజిలు : 44 ఆగస్టు - 2015


## విషయ సూచిక


**మాతృక మాట** 3

**చిత్ర దర్శనం** - రమాసుందరి 4

**నిర్వాసిత**

అన్నం గిన్నె చరిత్ర అయిన వేళ ... - బి. పద్మ 5

**కతలు వెతలు**

పట్టపగలు స్వాతంత్ర్యం! - బమ్మిడి జగదీశ్వరరావు 8

**ప్రత్యేక వ్యాసం**

క్షతగాత్ర గానం - దళిత ఉద్యమ కవాతు గేయం - రమాసుందరి 10

**కథ**

బడి మానేసింది తల్లో! - శాంతివనం మంచికంటి 13

మహీన్ - వనజ తాతినేని 32

**మాతృకవ్యాఖ్యలు**

పత్రిక విలువలు ఇంతేనా? 14

తీస్తా శతల్వాడ్... నీతోనే మేము 29

పుష్కర విషాదానికి చంద్రబాబుదే బాధ్యత ... 30

**దశ దిశ**

ఫాసిజం, ఛాందసవాదం, పితృస్వామ్యం - అనురాధ గాంధీ - అనువాదం : పి. లలిత 15

**పుస్తక పరిచయం**

చరిత్ర చెప్పిన సత్యం - వి. ప్రతిమ 19

**కరపత్రం**

మాతృక వర్క్‌షాప్ 21

**మద్ధతు**

మున్సిపల్ కార్మికుల సమ్మె 23

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను నిలిపివేయాలనీ ... 24

ఆరని కంటతడి ... (5 ఏళ్లు నిండిన సోంపేట ఉద్యమానికి మద్ధతుగా...) 31

**మేడిపండు**

ఇంకెన్నాళ్లు ...? ఈ దారుణాలు ... ?? - అరుణ గోగులమంద 25

**నివాళి**

చలసాని ప్రసాద్‌గారికి నివాళి 26

**సీరియల్**

అపరాజిత - అనుసృజన : మమత కొడిదెల 27

**ఉద్యమ గమనం** 35

**గుండె చప్పుడు**

ఆడది - ఇంగ్లీష్ మూలం : ఎస్.ఎస్, అనువాదం : ఎ.కె. ప్రభాకర్ 2

అన్నం కంటే - రాఘవరెడ్డి కవరు పేజీ 2

ఆఖరి సన్నివేశం - అరుణ్‌సాగర్ కవరు పేజీ 3

ముఖచిత్రం : **కరుణాకర్ వై** కవరుపేజీ 1

గుండె చప్పుడు



# ఆడది

ఇంగ్లీష్ మూలం : యస్.యస్.
అనువాదం : ఎ.కె.ప్రభాకర్

ఖచ్చితంగా నీ దేహం మాకు
రాజ్యాల మధ్య సరిహద్దు రేఖల్ని గీయడానికే
యుద్ధ వ్యూహాలు రచించడానికే

ఎముకల్ని రహదారులుగా మలుస్తూ
దేశాలు నీ వీపు మీద మ్యాపుల్ని
ముద్రిస్తాయి

నీ గర్భాశయంలో
ప్రభుత్వాలు తిష్ఠ వేసుకు కూర్చొని
ఎన్ని ఆపరేషన్‌లు చేయాలో
ఎన్ని విధాలుగా నియంత్రించాలో
ఆ ఖాళీని యెలా వాడుకోవాలో
మొత్తం దాని రాతని
నిర్ధారిస్తాయి

పురిటినొప్పుల్లో
కనపడని కముకు దెబ్బల్లో
బందిఖానాలు సంకెళ్ళు తగిలిస్తాయి

కప్పుకోకుంటే కొరడా దెబ్బలకీ
దాచుకోకుంటే కడుపులో గుద్దులకీ
దేహమెప్పుడూ సార్వజనీనమే

పనిలోకి తీసుకోవాలన్నా
బడినుంచి గెంటేయాలన్నా
అహరహం హింసకి పాదుకట్టాలన్నా
ఆచ్ఛాదితమో అనాచ్ఛాదితమో
య్యేం ఫరక్ పడదు
అంతా వొకటే
అది ఆడదాని శరీరం అయితే చాలు

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Mahila+Gontuka+Matruka+August+2015](http://kinige.com/book/Mahila+Gontuka+Matruka+August+2015)**

* * *